R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా...

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, అనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం బెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

—

పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 12—11—37. | సంచిక 46

# రాజద్రోహమునకు కాంగ్రెసుమంత్రులు కఠినశిక్ష విధించకూడదు.

కాంగ్రెసువారికి రాజద్రోహ మెంతమాత్రమును నేరముకాదు. మనమందరమును ఎవుడో యొక ప్పుడు అధికముగనో, అల్పముగనో రాజద్రోహమును బోధించియేయున్నాము. కావున రాజద్రోహమునకు కాంగ్రెసు మంత్రులెవరికిని కఠినశిక్షలను విధించకూడదు.

## నేడమలునందున్న నిరోధములను నిరోధచట్టములను కాంగ్రెసుమంత్రులు తొలగించవలెను.

—

## జవహరిలాల్ ప్రకటన.

—

దౌర్జన్యముతో వ్యక్తులను, సంఘములను అణచివేయునెడల ప్రజల దౌర్జన్యము మరింత హెచ్చును. తాత్కాలికముగ ఫలించినను, తరువాత కలుగు అనర్థము అపారము. కావున కాంగ్రెసు పద్ధతి నిమిత్తమును, మన వాగ్దానముల కొరకును, ముఖ్యముగా అహింస కొరకును వ్యక్తి పౌరస్వాతంత్రమును నిలువబెట్టుట మన ముఖ్య కర్తవ్యము.

### పదవుల నెందుకు స్వీకరించిరి?



నూతన రాజ్యాంగ విధానము కొనసాగకుండచేసి నూతన రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుటకు ప్రజా ప్రతినిధి సంఘ మేర్పడునట్లు చేయుటకుమాత్రమే కాంగ్రెసువారు పదవులను స్వీకరించుట కనుమతి యియ్యబడెను.

### విమర్శ లెట్లుండవలెను?

విమర్శలు సహకారభావముతో చేయునవిగా నుండవలెను. కాంగ్రెసువారు కాంగ్రెసు మంత్రి వర్గములను శత్రుభావముతో విమర్శించునెడల కాంగ్రెసుసంస్థయొక్క బలము తగ్గిపోవును.

### మంత్రుల క్లిష్టస్థితి.

ఇదివరకుండిన రాష్ట్రీయ ప్రభుత్వములు చేసిన పొరబాటును కాంగ్రెసుమంత్రులు సవరించవలసి యున్నది. ఇదివరకు ఆసలే ప్రారంభింపబడని వాటినిపుడు క్రొత్తగా ప్రారంభింపవలెను. అత్యవసరముగా వెంటనే జరుగవలసిన పనులెన్నియో యున్నవి. కాంగ్రెసువారు ప్రజలలో నవశక్తిని కలుగజేసి యున్నారు గాని నిపుడీపనులు వెంటనే జరుగకపోవుచు. కాంగ్రెసుమంత్రులు ఆలస్యము చేసినచో కాంగ్రెసువారిలో చాలమందికి ఆగ్ర[illegible] వెంటనే జరుగవలెనని మాత్రమే వారు [illegible]రదరుగాని కాంగ్రెసు మం[illegible]లను నిరోధములను చిక్కులను వారు [illegible]హింపజాలరు. కొందరు వ్యక్తిపరముగా తమకు సంబంధించిన యిబ్బందులను తొలగింపవలెనని కోరెదరు. వాటినిగూడ తొలగింపవలసినదే యున్నది. పరిపాలనకు సంబంధించిన పని చాల హెచ్చుగా నుండుటవలన మంత్రులు గొప్ప విషయములను నిలువబెట్టెదరు. అందువలన ప్రజలలో అసంతృప్తి కలుగును.

### కాంగ్రెసువారెందరికో జవాబు చెప్పవలెను.

ఇపుడున్న రాజకీయ చట్టమునకు సంబంధించిన ఖండనములను నిరోధములను మంత్రులెదుర్కొనవలెను. వోటరులకును శాసన సభలలో కాంగ్రెసు పార్టీకిని, రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘములకును, భారత కాంగ్రెసు కార్య సంఘములకును మంత్రులు జవాబు చెప్పవలెను. మంత్రులు చేయవలసినపనులను సూచించుటకు తమకుగూడ హక్కున్నదని స్థానిక కాంగ్రెసు సంఘముల వారుగూడ తలచుచుందురు. ఇదంతయు మిక్కిలి చిక్కుగానే కనబడును. గాని నిజముగా దీనిలో నట్టి చిక్కులేదు.

### మంత్రులెవరికి జవాబు చెప్పవలెను?

వోటరులు కాంగ్రెసునకు వోటుచేసిరేగాని వ్యక్తులగు అభ్యర్థులకు వోటుచెయ్యలేదు. గాన వోటరులకు జవాబు చెప్పవలసినవారు కాంగ్రెసువారే గాని వ్యక్తులగు మంత్రులు కారు. శాసనసభలలో కాంగ్రెసుపార్టీయును, మంత్రివర్గములును కాంగ్రెసునకు జవాబు చెప్పవలెనేగాని వోటరులకుకాదు.

### వోటరులు - కాంగ్రెసు - మంత్రులు

కాంగ్రెసువారు మీం చర్యలను పరిశీలించుటకు భారత కాంగ్రెసుసంఘములను రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములను ఏర్పరచిరి గాన ముఖ్యమయినది కాంగ్రెసు వోటరులకు కాంగ్రెసును, కాంగ్రెసునకు కాంగ్రెసు మంత్రులును జవాబు చెప్పవలెననునదియే దీని సారాంశము. సంవత్సరమున కొకసారి జరుగునట్టి భారత కాంగ్రెసు మహాసభలో ముఖ్యసిద్ధాంతములు నిర్ణయింపబడును. వాటిని భారతకాంగ్రెసు సంఘమువారు తమ కార్యసంఘముద్వారా అమలు జరుపుచుందురు.

### రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములు.

రాష్ట్రీయకాంగ్రెసు సంఘములును, రాష్ట్రీయ కాంగ్రెసు మంత్రివర్గములును కలసియే పని చేయుచుండవలెను. భారత కాంగ్రెసు- కార్యసంఘములలో చర్యలనుగూర్చి తెలుపబడిన విషయములు రాష్ట్రీయ కాంగ్రెసు-కార్యసంఘములకు గూడ వర్తించును. వివరములను గూర్చిన చర్చలు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభలలోనే జరుగవలెనుగాని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సభలలో జరుగగూడదు. మంత్రులకును ఓటరులకును రాష్ట్రీయ సంఘములద్వారానే సంబంధముకలుగును. మంత్రులకు రాష్ట్రీయ సంఘములతో సంబంధములేనిచో వోటరులతో గూడ సంబంధము తొలగును. మంత్రులను రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభ్యులును తరుచుగా కలసి ఆలోచించుచుండవలెను. శాసనసభలలో జరుగునట్టిపనికి అనుగుణముగా దేశములోగూడపని జరుగుచుండవలెనని కాంగ్రెసు మహాసభవారునిర్ణయించిరి. రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘములును మంత్రులును కలసి పనిచేయనిచో యిది కొనసాగదు. మంత్రులుచేసిన పనులను చేయదలచిన పనులను రాష్ట్రీయ కార్యసంఘములవారు వెంటనే ప్రజలకు తెలియజేయుచుండవలెను.

### మండల తాలూకా గ్రామ కాంగ్రెసు సంఘములు

మండల తాలూకా గ్రామ కాంగ్రెసుసంఘములవారుగూడ మంత్రులకు సలహాలను చెప్పుచుండవచ్చునుగాని ద్వేషభావముతో నెట్టి విమర్శలను చెయ్యగూడదు. మంత్రులు తమకు సమాధానము చెప్పవలెనని మాత్రము ఈ సంఘములు కోరగూడదు. అందువలన మంత్రులకు చాలా చిక్కులు కలుగును; ఇది సాధ్యముగూడ కాదు. ఈసంఘములకు అన్ని విషయములును సరిగా తెలియవు. మండలాది సంఘములు తమ సంశయములను రాష్ట్రీయ కార్య సంఘమునకు తెలుపవలెను. అది ముఖ్యవిషయమయినచో రాష్ట్రీయ కార్య సంఘము భారత కాంగ్రెసు సంఘమునకు తెలుపవలెను. మంత్రులు ప్రచారము చేయునపుడు మండలాది సంఘముల వారితో కలసి ఆలోచించుచుండవలెను. వారి ద్వారా కాంగ్రెసు వారియొక్కయు ప్రజలందరియొక్కయు అభిప్రాయములను తెలుసుకొనుచుండవలెను.

### వ్యక్తిస్వాతంత్ర్యము— కార్మికులు—వ్యవసాయదారులు

1 వ్యక్తిస్వాతంత్రమునకును 2 కార్మికులకును వ్యవసాయదారులకును సంబంధించిన సమస్యలను మంత్రులు ముఖ్యముగా గమనించుచుండవలెను. అభివృద్ధికంతటికిని వ్యక్తిస్వాతంత్ర్యము మూలాధారము. దేశమునందు ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు కార్మికులు కర్షకులు మాత్రమే.

### అహింసాసిద్ధాంతము— కఠినశాసనములు

కాంగ్రెసునకు అహింసా సిద్ధాంతము ముఖ్యకమము. సత్యాగ్రహము జరిపి నపుడుగూడ మనము అహింసకెట్టి భంగముకలుగకుండ చూచుచునే యుంటిమి. ఇప్పుడు కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడిన రాష్ట్రములలో నెవరైన మంత్రివర్గములకు ప్రతికూలముగా నుండినను, ద్వేషముతో విమర్శించినను గూడ కాంగ్రెసు మంత్రులు

దీనికొరకు 12 వ పేజి 1 వ కాలంలో చూడుడు.

